
ఆంధ్రజ్యోతి

సోమవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 37.4 : కనిష్ఠం 25.2

కామారెడ్డి
జిల్లా వార్తలు

5

మంగళవారం 26 మార్చి 2024



బీబీపేటలో సామూహిక సత్యనారాయణ వ్రతం

బీబీపేట, మార్చి 25: మండల కేంద్రంలో సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహించారు. భార్యాభర్తలు జంటగా నిష్ఠతో చేసే వ్రతం గొప్పతనాన్ని, సత్యనారాయణ వ్రతం వల్ల కలిగే లాభాల గురించి పండితులు వివరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బాగాగౌడ్, గ్రామపెద్దలు బాశెట్టి నాగేశ్వర్, స్వామి, అనంత్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





- కొనుగోళ్ల లక్ష్యం 4.47లక్షల మెట్రిక్ టన్నులు
- యాసంగిలో 2.44 లక్షల ఎకరాలలో సాగు
- కొనుగోళ్ల కోసం 347 కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయం
- ధాన్యం తరలించేందుకు పది క్లస్టర్ల ఏర్పాటు

ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు

కామారెడ్డి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆయా జిల్లాలకు ఆదేశాలు జారీచేసింది. దీంతో కామారెడ్డి జిల్లా యంత్రాంగం ధాన్యం కొనుగోళ్ల కోసం ఇప్పటికే సిద్ధంగా ఉంది. జిల్లాలో అధికారులు కొనుగోళ్లకు ముందుస్తుగానే ఏర్పాట్లుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో జిల్లావ్యాప్తంగా త్వరలోనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నారు. జిల్లాలో ఈ యాసంగిలో 4.47లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకు సంబంధించి జిల్లా యంత్రాంగం పూర్తి ఏర్పాట్లు చేస్తోంది. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా రైతులకు గిట్టుబాటు కల్పించేందుకు జిల్లా అధికారులు పూర్తి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ యాసంగి సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 347 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుతో పాటు అవసరమైన గన్నిబ్యాగులు, ట్రాన్స్‌పోర్టు, ఇతర సౌకర్యాలు కల్పించనున్నారు.

5.85 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా దిగుబడులు

జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో 2.44లక్షల ఎకరాలలో వరి సాగైంది. అయితే ఈ సీజన్‌లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడం, భూగర్భజలాలు అమాంతంగా పడిపోవడం, పంట పొలాలోని బోరుబావులు వట్టిపోవడంతో చెరువులు, కుంటల నీటి సామర్థ్యం తగ్గిపోయాయి. అయితే చాలాచోట్ల వేసిన పంటలు నాట్ల దశలోనే ఎండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మరికొన్నిచోట్ల ఎండల తీవ్రతకు వరినాట్లు వేయలేదు. ప్రస్తుతం సాగైన 2.44లక్షల ఎకరాలలో సుమారు 5.85 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా దిగుబడులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరో ఇరవైరోజులు అయితే వరికోతలు సైతం ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లకు జిల్లా అధికారులు సైతం సిద్ధమవుతున్నారు.

4.47 లక్షల మెట్రిక్ టన్నులు వచ్చే అవకాశం

ఈ యాసంగి సీజన్‌లో జిల్లాలో 2.44లక్షల ఎకరాల్లో రైతులు వరి పంటను సాగు చేశారు. ప్రధానంగా నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ దిగువన నిజాంసాగర్, బాన్సువాడ, బీర్కూర్, బిచ్కుంద, నస్రూల్లాబాద్, పోచారం ప్రాజెక్టు కింద ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్ మండలాలతో పాటు మాచారెడ్డి, దోమకొండ, కామారెడ్డి మండలాల్లో రైతులు వరి పంటను సాగు చేశారు. ఈ లెక్కన యాసంగి సీజన్‌లో 4.47 లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడులు వచ్చే అవకాశం ఉందని, వ్యవసాయ, పౌరసరఫరాల అధికారులు అంచనా వేశారు. ఈ దిగుబడులకు తగ్గటుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్,అదనపు కలెక్టర్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లపై ఆయా శాఖల అధికారులతో పలుమార్లు సమీక్షను నిర్వహించి ప్రణాళికను రూపొందించి అధికారులకు దిశనిర్దేశం చేశారు.

347 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

జిల్లాలో యాసంగిలో వరి ధాన్యం కొనుగోళ్ల కోసం 347 కేంద్రాలను జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేయనుంది. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు పీఏసీఎస్ ఆధ్వర్యంలో 325, ఐకేపీల 22 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. వరి ధాన్యం సేకరణకు 1.45 కోట్ల గన్నీ బ్యాగులు అవసరం కాగా ఇప్పటికే 60లక్షల గన్నిబ్యాగులు అందుబాటులో ఉన్నాయి. అదేవిధంగా కొనుగోలు కేంద్రాలకు అవసరమైన ప్యాడి క్లీనర్లు, తేమ శాతం కొలిచే యంత్రాలు, ఎలక్ట్రానిక్ కాంటాలు, గన్ని సంచులను అందుబాటులో ఉంచనున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఒక్కో కొనుగోలు కేంద్రం వద్ద ఐదుగురు సిబ్బందిని ఏర్పాటు చేయనున్నారు. దళారుల చేతిలో రైతులు మోసపోకుండా ప్రభుత్వమే మద్దతు ధరకు ఈ కేంద్రాల ద్వారా కొనుగోలు చేయనుంది. వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమా చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇలా రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర వచ్చే విధంగా పూర్తి ఏర్పాట్లు చేశారు.

ట్రాన్స్‌పోర్టు కోసం 10 క్లస్టర్లు

జిల్లాలో రైతుల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని రైస్‌మిల్లులకు తరలించేందుకు గతంలో ట్రాన్స్‌పోర్టు ఇబ్బందులు తలెత్తడంతో ఆ అనుభావాలను దృష్టిలో పెట్టుకొని సమస్య తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని రైస్‌మిల్లకు తరలించేందుకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేశారు. యాసంగిలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని 35 బాయిల్డ్ రైస్‌మిల్లులకు కేటాయించనున్నారు. రైస్‌మిల్లులకు ధాన్యాన్ని తరలించేందుకు రవాణా వ్యవస్థను 10 క్లస్టర్‌లుగా విభజించారు. రెండు మండలాలను కలిపి ఒక క్లస్టర్‌లుగా ఏర్పాటుచేశారు. ఈ క్లస్టర్‌ల నుంచి ప్రతీ రోజు 250 నుంచి 350 లారీల ద్వారా వరి ధాన్యాన్ని రైస్‌మిల్లకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా ట్రాన్స్‌పోర్టు నిర్వాహకులు జిల్లాలోని లారీలతో పాటు ఆంధ్రా రాష్ట్రంలోని ఈస్ట్ గోదావరి, విశాఖపట్నం, మహారాష్ట్ర నుంచి లారీలను తెప్పించనున్నారు. కొనుగోలు కేంద్రాలకు అన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు చెప్తున్నారు.



నిబంధనలకు నీళ్లు..!



- జిల్లాకేంద్రంలో పుట్టగొడుగుల్లా వాటర్ ప్లాంట్లు
- ఎక్కడా నిబంధనలు పాటించని నిర్వాహకులు
- నాణ్యత లేని నీరు తాగి రోగాలపాలవుతున్న ప్రజలు
- జిల్లాకేంద్రంలోనే 200కు పైగా అనుమతులు లేని కేంద్రాలు
- బహిరంగంగానే నీటి విక్రయాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు

కామారెడ్డిటౌన్, మార్చి25: జిల్లాలో నీటి శుద్ధి కేంద్రాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. కొందరు వ్యాపారులు కాసులకు కక్కుర్తి పడుతూ సరికొత్త ఆలోచనలకు తెరలేపుతున్నారు. ఎలాంటి అనుమతులూ లేకుండానే వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నారు. నీటి శుద్ధిలో కనీస నాణ్యత పాటించకుండానే బహిరంగ మార్కెట్‌లో నీటి విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో అనుమతులు లేకుండా గతంలో ఒకటి, రెండు నీటి శుద్ధి కేంద్రాలను నెలకొల్పి నీటి సరాఫరా చేపట్టిన కొందరు వ్యాపారులు ప్రస్తుతం కమీషన్ల రూపంలో గల్లికో నీటి ట్యాంకును ఏర్పాటు చేసి దందా సాగిస్తున్నారు. నీటి శుద్ధిలో నాణ్యత పాటించకుండా సరాఫరా చేస్తున్నారు. వీటిపై మున్సిపల్ అధికారులు దృష్టిసారించకపోవడంతో పుట్ట గొడుగుల్ల వాటర్ ప్లాంట్లను బోరుమోటార్‌కే కనెక్ట్ చేసి ఫిల్టర్ నీరంటూ విక్రయాలు సాగిస్తున్నారు. ఇంతలా ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతిసే ప్రయత్నాలు చేస్తున్నా మున్సిపల్ అధికారులు మాత్రం నిమ్మకు నీరేత్తినట్లుగా వ్యవహరించడం గమనార్హం.

నిబంధనలు బేఖాతారు

నీటి స్వచ్ఛతను కొలిచే టీడీఎస్ (టోటల్ డిజాల్వ్ సాలిడ్స్) దీని పరిమితి 1000 వరకే. ఇది దాటితే ఆ నీరు విషతుల్యం. ఈ స్థాయి దాటిన నీరు తాగితే మూత్రపిండాలు పాడవడం, జీర్ణవ్యవస్థ దెబ్బతినడం లాంటి అనారోగ్య పరిస్థితులు తలెత్తుతాయని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. ఈ ప్రమాదాలకు మూల కారణం నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటవుతున్న నీటిశుద్ధి కేంద్రాలు (ఆర్వోపాంట్లు) వాడుక భాషలో చెప్పాలంటే వాటర్ ప్లాంట్లు.. పుట్టగొడుగులా పుట్టుకోస్తున్న ఈ ప్రైవేట్ నీటిశుద్ధి కేంద్రాలు సరాఫరా చేసే నీటి నాణ్యత పరిశీలించే వ్యవస్థ మాత్రం కానరావడం లేదు. కనీసం ఆయా ప్రాంతాల్లో నెలకొంటున్న కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పర్యవేక్షించే స్థానిక సంస్థల అధికారులు అటువైపు కన్నెతి చూడకపోవడంతో చాలా మంది బోర్‌నీటినే పట్టేసి వినియోగదారులకు అనుమానం రాకుండా మితిమీరిన రసాయనాలు కలుపుతూ అవే మినరల్ వాటర్ అని అమ్మకాలు జరుపుతున్నారు. దీంతో ప్రజలు కిడ్నీ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నా అధికారుల్లో మాత్రం చలనం ఉండడం లేదని పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. ప్రస్తుతం కామారెడ్డి జిల్లా కేంద్రంలో దాదాపు 200లకు పైగా నీటి శుద్ధి కేంద్రాలు ఈ రకంగానే నడుస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

అసలు ఏం జరుగుతోంది..

జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి లాంటి మున్సిపల్ ప్రాంతాలతోపాటు ఆయా మండలకేంద్రాలలోనూ ఎలాంటి అనుమతులు లేకుండానే ఇళ్లలోనే ఆర్వోప్లాంట్లు ఏర్పాటుచేసుకొని నీటిని అమ్ముతున్నారనే విషయం జగమెరిగిన సత్యం. నీటిలో అత్యధికంగా టీడీఎస్ దాటితే అవి త్రాగడానికి పనికిరావు. కాని ధనార్జనే ధ్యేయంగా ఆర్వోప్లాంట్ల యాజమానులు విచ్చలవిడిగా బోరు మోటార్లను వేస్తూ రివర్స్ అస్మోసిస్ పద్ధతిలో జలాలను శుభ్ర పరుస్తు జనాలకు విక్రయిస్తున్నారు తప్పితే టీడీఎస్ ఏమేర ఉంటుందనే పరీక్షలు చేయాలనేది మాత్రం గాలికి వదిలేస్తున్నారు. లీటర్ నీటిలో 1500పై చిలుకు టీడీఎస్ ఉంటుంది. దీన్ని శుద్ధి చేయాలంటే అంతకు రెండురెట్లు నీరు వృధాగాపోతుంది. ప్లాంట్ల నిర్వాహకులు శుద్ధిచేసిన నీటిలో తొలగించిన టీడీఎస్ వృధానీటితో కలిసి బయటకు వస్తుంది. అయితే ఈ నీటిని భూగర్భంలోకి పంపడం, డ్రైనేజీలకు కలపడం ప్రమాదకరం. ఈ వ్యర్థనీటిని డ్రైబెడ్స్‌లో కేక్‌గా మార్చి పారబోయాలి. ఇలా చేయడానికి ప్లాంట్లు విశాలమైన ప్రాంతాల్లో ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. కానీ మనకు కనిపిస్తున్న ఆర్వోప్లాంట్లు ఇళ్ల మధ్యే ఉంటాయి. అయిన అధికారులు మాత్రం ప్రజాఆరోగ్యంపై దృష్టిసారించకపోవడంపై తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

అధికారుల తనిఖీలు కరువు

కామారెడ్డి పట్టణంలోనే నీటి శుద్ధి కేంద్రాలు, ఇంటివద్ద కమీషన్‌లకు అమ్మకాలు జరిపే ప్రదేశాలు, బోర్ల ద్వారా నీటిని ట్యాంకుల్లో నింపి



జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ఓ వాటర్‌ప్లాంట్

రసాయనాలు కలిపి సరాఫరాచేసే కేంద్రాలు దాదాపు 200లపైనే ఉన్నాయంటే అర్థం చేసుకోవచ్చు అధికారుల పట్టింపులేని తనంతో ఎవరు పడితే వారు శుద్ధ జలం పేరుతో నీటి విక్రయాలు జరుపుతున్నారు. జిల్లా కేంద్రంలోనే ఇంతలా నీటి దందా జరుగుతున్నా పట్టించుకోవడం లేదంటే గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఏంటో అర్థంచేసుకోవచ్చు. దీనిపై గతంలో పలుసార్లు వాటర్‌ప్లాంట్లలోని డొల్లతనాన్ని ఆయా కాలనీల ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకుంటామని చెప్పి చేతులు దులుపేసుకున్నారే చర్యలు తీసుకోవడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనుమతులు లేని ప్లాంట్ల నిర్వాహకులపై చర్యలు తీసుకుని ప్రజాఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



నేడు డీసీసీబీ చైర్మన్ ఎన్నిక

- ఏర్పాట్లు చేసిన సహకార శాఖ అధికారులు
- చైర్మన్ ఎంపిక లాంఛనమే..
- ఇన్‌చార్జి చైర్మన్‌కే చైర్మన్ పదవి

నిజామాబాద్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): డీసీసీబీ చైర్మన్ ఎన్నిక నేడు జరుగనుంది. ఈ ఎన్నిక కోసం సహకార కేంద్ర అధికారులు ఏర్పాట్లు చేశారు. బ్యాంకు ఆవరణలో నిర్వహించనున్న ఈ ఎన్నికకు ముందస్తుగానే డైరెక్టర్లకు నోటీసులు ఇచ్చారు. సమావేశాన్ని 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు అధికారులు ఆ నోటీసులో పేర్కొన్నారు. డీసీసీబీ చైర్మన్‌పై ఈ నెల 21న అవిశ్వాస తీర్మానం నెట్టగా కొత్త చైర్మన్‌ను ఎన్నుకునేందుకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఇన్‌చార్జి చైర్మన్‌నే చైర్మన్‌గా ఎన్నుకోనుండటంతో ఈ ఏర్పాట్లను చేస్తున్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కొత్త చైర్మన్‌ను నేడు ఎన్నుకోనున్నారు. ఈనెల 21న చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానాన్ని పెట్టారు. అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో పోచారం భాస్కర్‌రెడ్డి పదవిని కోల్పోయారు. అదేరోజు వైస్ చైర్మన్ రమేష్‌రెడ్డికి ఇంచార్జి చైర్మన్‌గా బాధ్యతలను అప్పచెప్పారు. బ్యాంకు చైర్మన్ పదవీకాలం ఇంకా 11 నెలలు ఉండటంతో కొత్త చైర్మన్‌ను ఎన్నుకునేందుకు అదేరోజు తేదీని ప్రకటించారు. ఆ తేదీకి అనుగుణంగా నేడు బ్యాంకు ఆవరణలో ఉదయం 11గంటలకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. బ్యాంకుకు చెందిన 20మంది డైరెక్టర్లకు సమావేశానికి హాజరుకావాలని జిల్లా సహకార శాఖ అధికారులు నోటీసులను పంపించారు. నిబంధనల మేరకు ఈ ఎన్నికను నిర్వహించనున్నారు. చైర్మన్ ఎన్నికకు మొత్తం 20 మంది సభ్యుల్లో 11 మంది హాజరైతే ఈ ఎన్నికను నిర్వహిస్తారు. సహకార చట్టం నిబంధనల ప్రకారం కోరం 11మంది ఉంటే సమావేశాన్ని నిర్వహించవచ్చు. అవిశ్వాస తీర్మానం రోజే 17మంది సభ్యులు హాజరుకాగా 16మంది బలపర్చారు. ఆ సభ్యులే మళ్లీ నేడు జరిగే సమావేశానికి హాజరవుతారని భావిస్తున్నారు. అవిశ్వాసం తీర్మానం రోజు ముగ్గురు డైరెక్టర్లు హాజరు కాలేదు.

చైర్మన్ ఎన్నిక లాంఛనమే..

డీసీసీబీ చైర్మన్ ఎన్నిక లాంఛనమే కానుంది. కాంగ్రెస్ అగ్రనాయకత్వం ముందే నిర్ణయించడం వల్ల వైస్ చైర్మన్‌ను ఇంచార్జి చైర్మన్‌గా ఎంపిక చేశారు. ఉమ్మడి జిల్లాకు చెందిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు కూడా ఆయనకే మద్దతు ఇవ్వడం వల్ల ఆయన్నే చైర్మన్‌గా ఎన్నిక కానున్నారు. కాంగ్రెస్ నేతల మద్దతు ఉండటం, డైరెక్టర్లు ఎక్కువ మంది కాంగ్రెస్‌లో చేరడంతో ఆయనే ఎంపిక కానున్నారు. చైర్మన్ ఎంపికలో భాగంగానే ఆయనకు ఇన్‌చార్జి చైర్మన్‌గా అవకాశం ఇచ్చారని పార్టీనేతలు తెలిపారు. ఈచైర్మన్ ఎన్నిక కోసం మాత్రం అన్నిఏర్పాట్లు చేసినట్లు జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ తెలిపారు. నిబంధనల మేరకు ఈ ఎన్నిక నిర్వహిస్తామని పేర్కొన్నారు.

హోలీ.. ఆనందాల కేళి!

- జిల్లావ్యాప్తంగా ఘనంగా హోలీ పండుగ
- రంగులు చల్లుకుంటూ పిల్లలు, యువతీ యువకుల సందడి
- డీజే, బ్యాండ్ మేళాలలో సంబరాలు
- పండుగ సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు



జిల్లా కేంద్రంలో రంగులు చల్లుకుంటున్న యువతులు

కామారెడ్డి టౌన్, మార్చి25: జిల్లావ్యాప్తంగా హోలీ పండుగను జిల్లా ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. పిల్లలు, యువతీ, యువకులతోపాటు పెద్దలు సైతం రంగులు చల్లుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. అన్ని మండలాల్లో సోమవారం హోలీ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కామారెడ్డి పట్టణంలోని ఆయా వార్డులో చిన్నపెద్ద తేడా లేకుండా డీజే సౌండ్‌లతో, బ్యాండు మేళాలతో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని ఆనందోత్సాహాల మధ్య హోలీ జరుపుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఆయా ప్రధాన కూడళ్లలో గులాలు, ఇతర రంగులతో కూడిన నీళ్లను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ ఆనందోత్సహాల మధ్య హోలీ పండుగను జరుపుకున్నారు.

దోమకొండ: మండల కేంద్రంతోపాటు గొట్టిముక్కుల,సంగమేశ్వర్, సీతారాంపల్లి, లింగుపల్లి, ముత్యంపేట,అంచనూర్, చింతమాన్‌పల్లి, అంబార్‌పేట గ్రామాల్లో హోళీ పండగ సంబారాలు ఘనంగా జరుపుకున్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుని సంతోషంగా గడిపారు. విద్యార్థులకు రెండు రోజులు పాఠశాలలు, కళాశాలలు సెలవులు రావడంతో పట్టణాలలో చదువుతున్న వారు గ్రామాల్లోకి చేరుకుని హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. యువతీ, యువకులు, జడ్పీటీసీ, తీగల తిర్మల్‌గౌడ్, ఎంపీపీ కానుగంటి శాదర, నాగరాజు, ఐరేని నర్సయ్య, నర్సారెడ్డి శేఖర్, శ్రీకాంత్, రాజేష్, అనంత్ రెడ్డి, శ్రీనివాస్ అంకన్నగారి నాగరాజ్‌గౌడ్, వినోద్, శ్రీదర్, అమర్‌నాథ్, తదితరులు సంబరాల్లో పాల్గొన్నారు.



రంగులు చల్లుకుంటున్న మహిళలు



రంగులతో చిన్నారుల కేరింతలు

నేడు బీఆర్ఎస్ అసెంబ్లీ నియోజకవర్గస్థాయి సమావేశం

బాన్సువాడ టౌన్, మార్చి 25: పట్టణ కేంద్ర శివారులో మంగళవారం బాన్సువాడ పార్లమెంటరీ పరిధిలోని బాన్సువాడఅసెంబ్లీ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు డీసీసీబీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పోచారం భాస్కర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ పాల్గొననున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, అధ్యక్షులు, కార్యకర్తలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు హాజరుకావాలని ఆయన కోరారు.

రంజాన్ వేళలు

మంగళవారం	బుధవారం
ఇఫ్తార్	సహర్
సా.6.34	ఉ.4.53



అందరికంటే ఎక్కువ భయభక్తులు కలవాడే అల్లాహ్ దృష్టిలో ఎక్కువ గౌరవపాత్రుడు. నిశ్చయంగా అల్లాహ్ సర్వజ్ఞానం కలవాడు సకల విషయాలూ తెలిసినవాడు

అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలి : సింగిల్ విండో చైర్మన్

కమ్మర్‌పల్లి, మార్చి 25: మండల కాంగ్రెస్ నాయకులు కోనాసముందర్ సహకార సంఘంలో అవకతవకలపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని కోనాసముందర్ సింగిల్ విండో చైర్మన్ సామ బాపురెడ్డి అన్నారు. సోమవారం సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అవినీతి విషయంలో చైర్మన్‌గా తన ప్రమేయముందని ఉందని ఆరోపించడం వాస్తవ విరుద్ధమని, నిరూపిస్తే ముక్కనేలకు రాస్తానని, లేదంటే మీరు రాస్తారా? అని సవాలు చేశారు. అవినీతి విషయంలో విచారణ జరిపేందుకు అధికారులున్నారని, తప్పుచేసిన వారిని వదిలిపెట్టరన్నారు. నియోజకవర్గంలో సహకార సంఘాలు భ్రష్టుపట్టిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యేపై విరుచుకుపడడం సరైంది కాదన్నారు. ఇందులో వైస్ ఎంపీపీ కలేరి శేఖర్, మాజీ వైస్ చైర్మన్ నవీన్ యాదవ్, పాలకవర్గ సభ్యులు ఉన్నారు.



ఉప్లూర్ అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి వారి డోలోత్సవంలో పాల్గొన్న భక్తులు

అయ్యప్ప ఆలయంలో డోలోత్సవం

కమ్మర్‌పల్లి, మార్చి 25: మండలంలోని ఉప్లూర్ గ్రామంలో అయ్యప్ప క్షేత్రంలో కొలువుదీరిన అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి వారి జయంతిని పురస్కరించుకుని అయ్యప్ప సేవాసమితి అద్వర్యంలో అభిషేకం, డోలోత్సవ కార్యక్రమాన్ని ఘనంగ నిర్వహించారు. అనంతరం స్వామివారి సేవాకార్యక్రమంలో తీర్థప్రసాదాలు స్వీకరించారు. సేవాకార్యక్రమంలో రుషికొండ అయ్యప్ప క్షేత్రం, గురుస్వామి భూమన్న, అయ్యప్ప సేవాసమితి సభ్యులు తిరుపతి రెడ్డి, మల్లికార్జున్, గంగారెడ్డి, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

తొర్లికొండలో వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉంజాల్ సేవ

జక్రాన్‌పల్లి, మార్చి25: మండలంలోని తొర్లికొండ గ్రామంలో సోమవారం రాత్రి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉంజాల సేవ కార్యక్రమాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వసంతోత్సవం, పుణ్యాహవచనం, ఉంజాల సేవ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వీడీసీసభ్యులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC ఈశ్వర్ - అత్తాపూర్
SVC సంగీత - ఆర్.సి.పురం
SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
SVC శివశక్తి 70- కాప్రా
శ్రీ సాయిరాం 70 - మల్కాజిగిరి

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఎస్2 నోవు - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	స్కై మాల్ - సనత్‌నగర్
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
Cinepolis సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	

శాంతి 70ఎంఎం - నారాయణగూడ	సుష్మ70 ఎ/సి - వనస్థలిపురం
తారకరామ 70 ఎ/సి-కాచిగూడ	వైజయంతి 70 ఎ/సి - నాచారం
వెంకట్రామ పద్మావతి కాంప్లెక్స్ -కాచిగూడ	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి	విజేత 70 ఎ/సి - బోరబండ
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి	BR హైటెక్ - మాదాపూర్
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరాములు 70 - మూసాపేట్	ఆరాధన 70 ఎ/సి - తార్నాక
గోకుల్ 70 ఎంఎం - ఎర్రగడ్డ	ముక్త 35 ఎంఎం - ఆబిడ్స్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం
మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
రంగ70ఎంఎం - జీడిమెట్ల	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
శ్రీ రమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట	ముకుంద్ 70 - మేడ్చల్
	మరియు మీ అభిమాన థియేటర్లలో

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

విజయవంతమైన 3వ వారం



కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15

GLOBAL CINEMAS LLP

విజయవంతమైన 3వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

ఏప్రిల్ 6న బ్రహ్మాండమైన విడుదల

సందీప్ కిషన్, లావణ్య త్రిపాఠి, జాకీష్రాఫ్
నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం



స్వప్న 70 - కాటేదాన్ | తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్

SBK FILMS - 9849761038/9652052424

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

ప్రేక్షకులు మెచ్చిన చిత్రం నేడే చూడండి



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound


లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25pm | INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.30pm
PVR ఎస్2నోవు - మల్లాపూర్ 1.15pm | INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.15pm

శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

NTR CINEMAS 9030161717

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



ONE MEDIA 7799090708

విజయవంతమైన 2వ వారం

వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

BHUVANESHWARI PICTURES

ఉపాధి హామీ.. సౌకర్యాల లేమి!



దోమలెడ్గిలో పూడిక తొలగింపు పనులు చేపడుతున్న కూలీలు



కల్లూర్ చెరువులో పూడికతీత పనులు చేపడుతున్న కూలీలు

కోటగిరి, మార్చి 25: పెరుగుతున్న ఎండల తీవ్రతతో ఉపాధి హామీ కూలీలు అల్లాడుతున్నారు. పని ప్రదేశాల్లో టెంట్లు ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని, తాగునీటి వసతి కల్పించాలనే నిబంధనలు ఎక్కడా కనిపించడం లేదు. అసలే భానుడు ఉగ్రరూపం ప్రదర్శిస్తుండడం.. మరో వైపు సౌకర్యాల లేమితో కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో కొనుగోలు చేసిన వేసవి కిట్లు పాడైపోయినా.. కొత్తవి కొనుగోలు చేయడం లేదు. ఎండలు 40డిగ్రీల సెల్సియస్ దాటుతున్న తరుణంలో ఉపాధి హామీ కూలీలు ఇబ్బందులు పడకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంది. కానీ వారి నిర్లక్ష్యంతో ఇంటి వద్ద నుంచి బాటిళ్లలో నీరు తెచ్చుకుంటున్నా.. ఏ మూలకు సరిపోవడం లేదని.. ఉదయం 10గంటలు దాటితే ఇంటి వద్ద నుంచి తెచ్చుకున్న మంచినీరు అయిపోతున్నాయని కూలీలు వాపోతున్నారు. ఊరుకు దూరంగా పనులు చేస్తున్నందున మళ్లీ తెచ్చుకోలేక ఉన్న నీటితోనే సరి పెట్టుకుని డీహైడ్రేషన్‌కు గురవుతున్నారు.

- ఇంటి నుంచే మంచినీళ్ల
- ఉపాధి హామీ కూలీలు పని చేసే చోట తాగునీటి సౌకర్యంతో పాటు శక్తినివ్వడానికి ఎలక్ట్రాల్ పౌడర్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి.
- క్షేత్రస్థాయిలో ఇలాంటి ఆనవాళ్లు ఎక్కడా కనిపించడం లేదు.
- చేసేది లేక కూలీలు పనులకు వచ్చే సమయంలో తమతో పాటు బాటిళ్లలో నీటిని తెచ్చుకుంటున్నారు.

● పెరుగుతున్న ఎండల తీవ్రత
● నీడలేదు.. నీరు పెట్టరు ● కానరాని మెడికల్ కిట్లు
● పని స్థలాల్లో వసతులు కరువు
● సౌకర్యాల కల్పనలో అధికారుల నిర్లక్ష్యం

- కూలీలు సేద తీరాలంటే చెట్లు, పుట్టలను వెతుక్కోవాల్సిన పరిస్థితి నెలకొంది.
- మరో వైపు ఉపాధి హామీ కూలీలకు ఏళ్లుగా పార, గడ్డపార, తట్టలు అందడం లేదు.
- దీంతో కూలీలే వాటిని సొంతంగా సమకూర్చుకుని పనులకు వెళ్తున్నారు.

అందని వేతనాలు

ఉపాధి పనులు చేసిన కూలీలకు సక్రమంగా బిల్లులు అందడం లేదు. 15రోజులకోసారి వేతనాలు అందించాల్సి ఉండగా నెల రోజులు దాటినా వేతనాలు బ్యాంకుల్లో జమ కావడం లేదు. చాలా చోట్ల జనవరి 15వరకు మాత్రమే కూలీల వేతనాలు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఫిబ్రవరి, మార్చి వేతనాలు వేయలేదని కూలీలు వాపోతున్నారు.

వేసవి భత్యం అందేనా..?

ఏటా ఫిబ్రవరి నుండి జూన్ వరకు వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా గతంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఉపాధి హామీ కూలీలకు 20శాతం అదనపు వేసవి భత్యం చెల్లించేది.

- ప్రస్తుత ఏడాది నుండి ఉపాధి చెల్లింపులు నేరుగా కేంద్ర ప్రభుత్వం ఎన్ఐసీ సర్వర్‌కు వెళ్లడంతో అందులో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకునే వీలులేకుండా పోయింది.
- దీంతో కేంద్ర ప్రభుత్వం వేసవి భత్యం ఇచ్చే అవకాశం లేకపోవడంతో వేసవిలో పని చేసే కూలీలకు అదనపు భత్యం రాకుండా పోతుంది.
- దీనికి తోడు ఎండల తీవ్రత పెరగడం, వసతుల లేమి తదితర కారణాలతో పనులకు వచ్చే కూలీల సంఖ్య క్రమంగా తగ్గిపోతుందని అధికారులు పేర్కొంటున్నారు.

కనీస వసతులు కల్పించేందుకు కృషి చేస్తాం..



ప్రస్తుతం గ్రామాలలో చెరువులు, కాలువల పూడిక తీత పనులు కొనసాగుతున్నాయి. నీళ్ల, నీడ, మందులు కల్పించేందుకు కృషి చేస్తాం. ప్రస్తుతం ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నాం.

: గంగారాం, ఏపీవో, కోటగిరి

బెల్ట్‌షాప్‌పై టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు



మద్యం సీసాలను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

భీమ్‌గల్‌రూరల్, మార్చి 25: భీమ్‌గల్ మండలంలోని బడాభీమ్‌గల్ గ్రామం లోని బెల్ట్‌షాప్‌పై టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు చేసి సుమారు 600 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నారు. పట్టుకున్న మద్యం విలువ సుమారు రూ.2లక్షల వరకు ఉంటుందని ఎస్సై హరిబాబు తెలిపారు. సీపీ ఆదేశాల ప్రకారం దాడులు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ అధికారి విష్ణుమూర్తి తెలిపారు. దాడుల్లో సీఐ పురుషోత్తం పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న వల్లపు వెంకటేష్

పెద్దబజార్, మార్చి 25: కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లపు వెంకటేశ్ అన్నారు. సోమవారం నగరంలోని రైతుసంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పంట పండించి కొనుగోలు కేంద్రాల వద్దకు తెచ్చినప్పటికీ అకాల వర్షాల వల్ల చేతికొచ్చిన పంట నాశనం కాకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే బోధన్ డివిజన్ ప్రాంతంలో పంటలు కోసి కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తున్నప్పటికీ కొనుగోలు కాలయాపన జరుగుతోందని అన్నారు. సాధారణ ఎన్నికలు ఉండటం వల్ల అధికారులు ముందస్తుగా కొనుగోలు కేంద్రాలపై దృష్టిసారించి హమాలీలలో లారీల సమస్య లేకుండా పంట వెంటనే రైస్‌మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అకాల వర్షాల వల్ల పంటనష్టపోయిన రైతులందరికి ఎకరానికి 20వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. యాసంగి పంట ఇబ్బందులు లేకుండా అధికారులు కొనుగోలు కేంద్రాలు పెంచి రైతు సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధరప్ప, రైతు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

లాస్యను హత్య చేసిన దుండగులను శిక్షించాలి



కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న సంఘం జిల్లా కార్యదర్శి సుజాత

ఆర్మూర్‌రూరల్, మార్చి 25: ఆర్మూర్ పట్టణంలోని సంతోష్‌నగర్‌కు చెందిన లాస్య కుటుంబాన్ని సోమవారం ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుజాత పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లాస్యను హత్య చేసిన వారిని వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని, పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి నిందితులను పట్టుకొని లాస్య కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. కుటుంబసభ్యులు ఇంట్లో లేని సమయంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకుందని మహిళలకు ఇంట్లో కూడా రక్షణ లేకపోతే ఏలా అని ఆమె ప్రశ్నించారు. హత్య కేసులో నిందితులను వెంటనే పట్టుకోవాలని, లాస్య కుటుంబానికి న్యాయం జరిగే వరకు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఐద్వా మహిళ సంఘం జిల్లా కార్యదర్శి సుజాత హెచ్చరించారు. ఆమె వెంట ఆర్మూర్ పట్టణ అధ్యక్షురాలు అరుణ, జ్యోతి, పద్మ, తదితరులు ఉన్నారు.

అయ్యప్ప ఆలయంలో పూజలు



నవీపేటలో నామకరణోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

నవీపేట, మార్చి 25: మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం, అలంకరణ, తొట్లె, నామకరణోత్సవం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రామాగౌడ్, సంజీవ రెడ్డి, కాంతం, బిట్టు, ఎన్ఎన్ రెడ్డి, కాశీనాథ్, బాలకృష్ణ, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ఇండియా ఓపెన్ అథ్లెటిక్స్ టీం మేనేజర్‌గా తలారి సంజీవయ్య

ఆర్మూర్‌రూరల్, మార్చి 25: కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూర్‌లో జరగనున్న 6వ ఇండియా ఓపెన్ అథ్లెటిక్స్ పోటీలలో తెలంగాణ టీం మేనేజర్‌గా తలారి సంజీవయ్య నియామితులయ్యారు.. వేల్పూర్ మండలం జాన్కంపేట్ గ్రామానికి చెందిన సంజీవయ్య సికింద్రాబాద్‌లో రైల్వే నిలయంలో సీనియర్ సూపరింటెండెంటగా పని చేస్తున్నారు. బెంగుళూర్‌లో రెండు రోజుల పాటు జరగనున్న మహిళ, పురుషుల జట్లకు మేనేజర్‌గా సేవలందించనున్నారు. ఈ పోటీలలో ఇండియా జట్లతో పాటు వివిధ దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనున్నారు. ఇండియా ఓపెన్ అథ్లెటిక్స్ టీం మేనేజర్‌గా సంజీవయ్య నియామకం పట్ల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగం అశోక్, జాన్కంపేట్ గ్రామస్థులు, యువకులు హర్షం వ్యక్తం చేశారు.

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

డిచ్‌పల్లి, మార్చి 25: మండలంలోని ధర్మారం(బి) హనుమాన్ ఆలయంలో హోళీ పర్వదినం సందర్భంగా సోమవారం అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేక, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

అల్లకొండ ఖిల్లాను కాపాడుకుంటాం



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ముత్యాల సునీల్‌కుమార్

ముప్కాల్, మార్చి 25: బాల్కొండ మండల కేంద్రంలోని పురాతనమైన ఖిల్లా పునరుద్ధరణతో పాటు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తానని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్ అన్నారు. సోమవారం మోర్తాడ్‌లో క్యాంప్ కార్యాలయంలో బాల్కొండకు సీనియర్ జర్నలిస్టు బ్రహ్మరౌతు నర్సింగ్‌రావు రచించిన అల్లకొండ ఊరు అద్భుతం పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సునీల్‌కుమార్ మాట్లాడుతూ.. మానవ జీవన విజ్ఞానానికి చారిత్ర అవసరమని, నిజామాబాద్ జిల్లాలో అల్లకొండ ఖిల్లా చరిత్ర మానవ విజ్ఞానానికి దోహదపడేదని ఆయన అన్నారు. గత ప్రభుత్వం అల్లకొండ ఖిల్లాను బస తీసుకోలేదని, ఎంతో చరిత్ర కలిగిన ఖిల్లా పూర్వచరిత్రను కాపాడుకోలేకపోవడం విచాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మానవ జీవిన వికాసానికి పుస్తకాలే నిదర్శనమని అన్నారు. అల్లకొండ పుస్తకం భావితరాలకు గుర్తిండిపోయే విధంగా రచించినందుకు నర్సింగ్‌రావును అభినందించారు. తెలంగాణ రాష్ట్ర పురావస్తు శాఖ ఇచ్చిన లేఖ ప్రకారం 39ఎకరాల 17గుంటలు ఉండాలి కానీ ప్రస్తుతం ఖిల్లా భూములతో పాటు పూర్వం ఖిల్లా చుట్టు ఉన్న కందకాలు మొత్తం మట్టిలో పూడ్చివేసి భవంతులు నిర్మించారు. గత తొమ్మిదేళ్లుగా జరుగుతూనే ఉంది. ఖిల్లా భూములు, కందకాలు 75శాతం కబ్జాలకు గురైంది. మిగిలిన 20శాతం కందకం కింద ఉత్తర భాగంలో పహీద నబీ గోరి ముందర ఉంది. ఖిల్లాకు సంబంధించి భవంతులు ఖిల్లా ముఖా ద్వారాలు ఆరు ఉండేవి. వాటిలో నాలుగింటిని భూ కబ్జాదారులు పూడ్చివేశారు. ఇప్పుడు రెండు ముఖద్వారాలు మిగిలాయని, అవి కూడా పూడ్చివేశారని అన్నారు. ఇవీ కూడా పూడ్చే అవకాశం ఉందని, ఈ విషయాలను సీఎంకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. విషయంలో సునీల్‌కుమార్ జోక్యం చేసుకొని పర్యాటక శాఖ మంత్రి సంప్రదించి ఖిల్లాలో మిగిలిన భవంతులను మరమ్మతులు చేసి అల్లకొండ ఖిల్లా పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు బీఆర్.నర్సింగ్‌రావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ ఖిల్లా పరిరక్షణ కమిటీ ఉపాధ్యక్షుడు సయ్యద్‌రియాజుద్దిన్, సహాయకార్యదర్శి సంతోష్‌కుమార్, బీసీ సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బస్సు కిందపడి వృద్ధురాలి కాలికి తీవ్ర గాయాలు



నవీపేట బస్టాండ్‌లో తీవ్రంగా గాయపడిన గంగామణి

నవీపేట, మార్చి25: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్లాట్‌ఫారం వద్ద బస్సు చక్రం కాలిపై నుంచి వెళ్లడంతో వృద్ధురాలికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ యాదగిరి గౌడ్, స్థానికుల తెలిపిన ప్రకారం.. నవీపేటకు చెందిన పుట్టనాతి గంగామణి అనే వృద్ధురాలు నవీపేట నుంచి బాసరకు వెళ్లడానికి బస్టాండ్‌లో ఆర్డినరీ బస్సు ఎక్కింది. బస్సులో చివరగా గంగామణి ఎక్కుతుండగా బస్సు ముందుకు కదలడంతో ఆమె కిందపడింది. ఈ ప్రమాదంలో ఆమె కాలి పాదంపై నుండి బస్సు చక్రం వెళ్లడంతో తీవ్రంగా గాయపడింది. వెంటనే 108కు సమాచారం అందించినప్పటికీ సకాలంలో రాకపోవడంతో ఆటో రిక్షాలో ఆమెను నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో సుమారు 60మంది వరకు ప్రయాణికులు ఉన్నారని స్థానికులు పేర్కొన్నారు. ఈ విషయంపై గంగామణి మనుమడు కిషోర్ గౌడ్ నవీపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం జరిగిందని ఆయన పేర్కొన్నారు. బాధితురాలికి మెరుగైన చికిత్స నిమిత్తం సోమవారం సాయంత్రం ఆమెను హైదరాబాద్ తరలించారు.

ఆర్మూర్‌లో ఘనంగా హోలీ సంబరాలు

పెర్కిట్, మార్చి 25: ఆర్మూర్ పట్టణంలో హోలీ పండగ వేడుకల్లో చిన్న పెద్ద, యువతీ యువకులు తేడా లేకుండా రంగులు చల్లుకొని సంబరాలు జరుపుకున్నారు. సోమవారం పట్టణం లోని పలు వార్డులలో యువజన సంఘాలు, యువకులు వీధుల్లో తిరుగుతూ తోటి స్నేహితులకు రంగులు చల్లుతూ, డీజేలు పెట్టుకొని మహిళలు, యువకులు, చిన్నారులు నృత్యాలు చేస్తూ హోలీ సంబరాలు జరుపుకున్నారు యువకులు, విద్యార్థులు బైక్ ర్యాలీలు నిర్వహించారు. కొందరు కులవృత్తుల ప్రజలు హోలీ పండగ సందర్భంగా ఇనాం(ఉల్పా) వసూళ్ళు చేశారు.

తిమ్మాపూర్ బుద్ధవిహార్‌లో పౌర్ణమి వేడుకలు

మోర్తాడ్, మార్చి 25: మండలంలోని తిమ్మాపూర్ గ్రామశివారులో గల మోక్షనంద బుద్ధవిహార్‌లో బుద్ధపౌర్ణమి బుద్ధ రక్షిత మంతెజీ 102వ జయంతి ధర్మపాద ఉత్సహం ఘనంగా జరుపుకున్నారు. బుద్ధమోక్షనంద విహార సంస్థాపకులు, ప్రఖ్యాత పాలిబాష బంతె ధర్మరక్షిత మాట్లాడారు. బుద్ధ రక్షిత మంతెజి జీవిత విశేషాలను ముఖ్యఅతిథులుగా విచ్చేసిన మాజీ ఐఏఎస్, మహాభోగి బుద్ధ విహార్‌కు చెందిన ఉపసాకులు చెన్నూరి ఆంజనేయరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బుద్ధిష్టులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఐఏఎస్ అధికారి ఆంజనేయరెడ్డి

గుర్తుతెలియని మహిళ మృతి



మహిళ మృతదేహం

నిజామాబాద్ అర్బన్, మార్చి 25: ఈనెల 17న నగరంలోని ఒకటో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మిర్చీకంపౌండ్ ఛాంద్ మిర్చీ గిర్నీ వద్ద గుర్తుతెలియని మహిళ భిక్షాటన చేస్తూ అనారోగ్యంతో పడిపోయి ఉండగా ఆ మహిళను స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆమె అనారోగ్యంతో మృతి చెందిందని ఒకటో టౌన్ ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. మహిళ వయస్సు 60-65 మధ్య ఉంటోందని ఆమె ఒంటి పై బ్లూకలర్ కుర్తా ధరించి ఉందని ప్రస్తుతం ఆమె మృతదేహం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురిలో ఉందని ఆమెకు సంబంధించిన వివరాలు తెలిసిన వారు లేదా తప్పిపోయిన వారు ఎవరైనా ఉంటే నగరంలోని ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఆయన తెలిపారు.

పెద్దచెరువులో మృతదేహం లభ్యం



మృత దేహాని పరిశీలిస్తున్న ఎస్ఐ

ఇందల్వాయి, మార్చి 25: మండల కేంద్రంలోని ఇందల్వాయి పెద్దచెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం పడి ఉందని స్థానికులు తెలిపిన సమాచారం మేరకు ఘటన స్థలానికి వెళ్లి ఎస్సై మనోజ్‌కుమార్ పరిశీలించారు. చెరువు ఒడ్డున సుమారు 35-40 సంవత్సరాల వ్యక్తి మృతదేహం ఉందని అతని ఒంటిపై నలుపు రంగు టీషర్ట్, తెలుపురంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని అన్నారు. మృతదేహాన్ని పరిశీలించి పంచనామా నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని మృతునికి సంబంధించిన వివరాలు తెలిస్తే తమను సంప్రదించాలని ఎస్సై కోరారు.

సిద్దుల గుట్టపై ప్రత్యేక పూజలు



సిద్దులగుట్ట శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

పెర్కిట్, మార్చి 25: ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్ధులగుట్టపై ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివాలయంలోని సిద్ధేశ్వరునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. నందీశ్వర మహరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పల్లకీ సేవలో ఆర్మూర్ భజన మండల సభ్యులు భక్తీగీతలు, నృత్యాలు ఆలరించారు. సిద్ధులగుట్టపై ఏర్పాటు చేసిన అన్నప్రసాదంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు డి.సుమన, పీసీ.గంగారెడ్డి, కొడిగెల మల్లయ్య, బోండ్ల ఆనంద్, సిద్దులగుట్ట సేవ సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయంలో స్వామివారి పల్లకీ సేవ



మెండోర ఆలయంలో స్వామివారి పల్లకిని ఊరేగిస్తున్న భక్తులు

మెండోర, మార్చి25: మండల కేంద్రంలో కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి పల్లకీ సేవలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పౌర్ణమిని పురస్కరించుకొని స్వామివారి ఉత్సవమూర్తులను గోవింద నామాలతో ఆలయం చుట్టూ ఊరేగించారు. పల్లకీ సేవ ముందు మహిళలు మంగళ హారతులతో భక్తులు ఊరేగించారు. అనంతరం అన్నదానం నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు, ప్రజలు పాల్గొన్నారు.

ధర్మారం(బి) శివారులో వాహనాల తనిఖీ

డిచ్‌పల్లి, మార్చి 25: హోలీ పర్వదినం పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్, ఎస్సై మహేశ్‌ల ఆధ్వర్యంలో పోలీసులు ధర్మారం, బర్దిపూర్, శివారులో నిజామాబాద్ ప్రధాన రోడ్డుపై ముమ్మరంగా వాహనాలు తనిఖీ నిర్వహించారు. నంబర్ ప్లేట్ లేనివాహనాలను గుర్తించి ఠాణాకు తరలించారు. హెల్మెట్‌లేని వారిని గుర్తించి జరిమానాలు విధించారు. పోలీసుల వాహనాల తనిఖీలతో కొందరు వాహన దారులు దూరంలోనే ముందస్తుగా బైపాస్ రోడ్డు పక్కన నిలిపివేసుకున్నారు. వాహనదారులు ట్రాఫిక్ రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని, ట్రిబుల్ డ్రైవింగ్ చేయొద్దని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని వాహనచోదకులకు పోలీసులు అవగాహన కల్పించారు.

రేపు అవిశ్వాసంపై ఓటింగ్

ధర్పల్లి, మార్చి 25: మండలంలోని రామడుగు సింగిల్ విండో ఛైర్మన్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఈనెల 27న ఓటింగ్ నిర్వహించనున్నారు. ఇటీవల జిల్లా కోఆపరేటివ్ అధికారికి ఛైర్మన్‌పై అవిశ్వాసం తీర్మానాన్ని డైరెక్టర్లు అందజేశారు. ఈ నేపథ్యంలో అధికారులు బుధవారం సమావేశం నిర్వహించి అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి డీసీవో హాజరుకానున్నారు.

'రియో డ్రైవ్ ఇన్‌క్లబ్' మూసివేత

డిచ్‌పల్లి, మార్చి 25: డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల బర్దిపూర్ శివారులో గల రియో డ్రైవ్ ఇన్ క్లబ్‌ను నిబంధనలకు విరుద్ధంగా హోలీ పండగ రోజు మద్యం విక్రయాలు చేస్తున్నారన్న పక్కా సమాచారంతో డిచ్‌పల్లి సీఐ మల్లేశ్, ఎస్సై మహేశ్‌లు క్లబ్ తనిఖీ చేశారు. అనుమతి లేకుండా మద్యం విక్రయించాలనే చేసుకున్న ఏర్పాట్లను పోలీసులు నిలిపివేయించారు.

టీయూలో ఆరుబయటే విలువైన ఫైళ్లు



ఫైళ్లను ఆరుబయట ఉంచిన దృశ్యం

డిచ్‌పల్లి, మార్చి 25: తెలంగాణ యూనివర్సిటీలోని పరిపాలన భవనంలో వర్సిటీ పరీక్షల విభాగం అధికారులు ఆరు బయటే పరీక్షల విభాగానికి చెందిన ఫైళ్ల ఆరుబయట ఉంచారు. ఆకస్మికంగా ఆదివారం వర్సిటీ సందర్శనకు వచ్చిన ఇన్‌చార్జి వైస్ చాన్సలర్(ఐఏఎస్) బుర్ర వెంకటేశం ఆరు బయట ఫైళ్లను చూసి విస్మయం వ్యక్తం చేశారు. ఈ ఫైళ్ల ఇక్కడ ఎందుకు పెట్టారని వర్సిటీ అధికారులను వీసీ ప్రశ్నించగా గదులు ఇరుకుగా మారి స్థలం సరిపోకపోవడంతో ఆరు బయట ఉంచామని సమాధానం ఇచ్చారు. వాటిని మరో ప్రదేశంలో జాగ్రత్తగా భద్రపరచాలని ఆయన సిబ్బందికి సూచించారు.


హోలీ పండుగ జరుపుకుంటున్న యువకులు


అక్కంపల్లిలో హోలీ సంబరాలు జరుపుకుంటున్న గ్రామస్థులు


తాడ్వాయిలో రంగులు చల్లుకుంటున్న చిన్నారులు


భిక్కనూరులో రంగులు పూసుకుంటున్న యువకులు

అంబరాన్నంటిన హోలీ సంబరాలు

● జిల్లావ్యాప్తంగా ఘనంగా హోలీ పండుగ ● రంగులు చల్లుకుంటూ యువతీ, యువకుల సందడి ● పండుగ సందర్భంగా పలు గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు

జిల్లావ్యాప్తంగా హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. చిన్నారుల నుంచి పెద్దల వరకూ రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంతోషంగా రంగులు చల్లుకున్నారు.

బీబీపేట, మార్చి 25: మండలంలోని అన్ని గ్రామాల్లో సోమమవారం ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం రాత్రి ఆయా గ్రామాల్లో కామదహనం చేసి హోలీ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని చిన్నా, పెద్ద తేడా లేకుండా యువకులు మహిళలు ఒకరిపైఒకరు రంగులు చల్లుకుంటుహోలీ నిర్వహించారు.

సదాశివనగర్‌లో..

సదాశివనగర్: మండలంలో సోమవారం హోలీ పండుగ ఉత్సవాలు ఆనందంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో యువతీ, యువకులు రోడ్లపైకి వచ్చి ఒకరిపైఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పార్టీలకు అతీతంగా నాయకులు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ ఆనందంగా ఉత్సవాలు చేసుకున్నారు. హోలీ పండుగ ఈ సంవత్సరమంతా అందర్ని ఆనందంగా ఉంచాలని భగవంతుని ప్రార్థించారు. పలు గ్రామాలలో యువకులు బాలగుండును ఎత్తుతూ తమ బలాన్ని చాటుకున్నారు.


బీర్కూర్‌లో హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ..

బిచ్కుందలో ..

బిచ్కుంద: హోలీ పండుగను బిచ్కుందలో కులమతాలకు అతీతంగా రంగులు చల్లుకుంటూ హోలీ పండుగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. హోలీ సందర్భంగా ఆదివారం రాత్రి కామదహనం చేసి దహనంలో కొబ్బరి గుండ్లపేర్లు వేసి మరుసటిరోజు చిన్నపెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుని పండుగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాజకీయ ప్రజాప్రతినిదులు నాయకులు ప్రజలకు పండుగ శుభాకాంక్షలుతెలిపారు.

రాజంపేటలో..

రాజంపేట: మండలకేంద్రంతోపాటు పలు గ్రామాలలో సోమవారం హిందూదళ్ ఆధ్వర్యంలో హోలీ పండుగ సంబరాలు నిర్వహించారు. యువకులు, చిన్నారులు,మహిళలు రంగులు చల్లుకుంటూ ఆనందంగా పండుగ నిర్వహించుకున్నారు. ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతి సంవత్సరం ప్రతీఒక్కరు ఆనందంగా పండుగ చేసుకోవాలని మొక్కులు చెల్లించుకున్నారు.

తాడ్వాయిలో..

తాడ్వాయి: మండలంలో సోమవారం హోలీ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు రంగులు పుసుకుంటు ఆనందంగా గడిపారు. ఆదివారం రాత్రి కామదహనం నిర్వహించారు. ఎర్ర పహడ్, కృష్ణాజివాడి, కన్కల్, నందివాడ, దేమికలాన్, కరడ్‌పల్లి తదితర గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతకముందు మండల కేంద్రంలోని శ్రీశబరిమాత ఆశ్రమం, ఎర్రపహాడ్‌లోని ఎల్లమ్మదేవి ఆలయం, దేమికలాన్ గ్రామంలోని పార్వతి దేవాలయం, చిట్యాల, కృష్ణాజీవాడి గ్రా మాల్లోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.

భిక్కనూరులో..

భిక్కనూరు: మండలకేంద్రంతోపాటుగా మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం హోలీ పండుగను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పలు గ్రామాల్లో యువకులు డీజే సౌండ్స్ మధ్య నృత్యాలు చేస్తూ రంగులు చల్లుకుంటూ ఉత్సమాంగా గడిపారు.

బాన్సువాడలో..

బాన్సువాడటౌన్: బాన్సువాడ పట్టణ ప్రజలు సోమవారం హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తమతమ బంధువులు , మిత్రులతో కలిసి పండుగను అట్టహాసంగా నిర్వహించుకున్నారు. కాలనీల్లో భాజభజంత్రీలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ రంగులు పూసుకుంటూ హోలీశుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు, మహిళలు, పెద్దలు డీజే పాటలపై స్టెప్పులేస్తూ సరదా సరదాగా గడిపారు. ఈయేడాది హోలీ వేడుకల్లో కెమికల్ కలర్‌లతో కాకుండా ప్రజలు న్యాచురల్ కలర్‌లతో ఆడటం అందరిని ఆకట్టుకుంది.

బీర్కూర్‌లో..

బీర్కూర్: మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం ప్రజలు హోలీ సంబరాలను ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని, స్వీట్లు పంచిపెడుతూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ రంగులు చల్లుకుంటూ హోలీ పండుగను వైభవంగా జరుపుకున్నారు.

మద్నూర్‌లో..

మద్నూర్: ఉమ్మడి మద్నూర్ మండలంలోని మద్నూర్, డోంగ్లీ మండలాల్లో ప్రజలు రంగుల పండుగను ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారు జాము నుంచి చిన్నారులు తిరుగుతూ రంగులు చల్లుకుని హర్షం వ్యక్తం చేశారు. కొంతమంది మహిళలు ఇంటింటికి తిరిగి కామ దేవుని పాటలు పాడుతూ బిక్షాటన చేశారు. మద్నూర్, డోంగ్లీ మండలాల్లో యువకులు, చిన్నారులు కలిసి కట్టుగా రంగుల పండుగ జరుపుకున్నారు.

నాగిరెడ్డిపేటలో ఘనంగా హోలీ

నాగిరెడ్డిపేట, మార్చి 25 : మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం హోలీ పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం రాత్రి కామ దహనం నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి గ్రామాల్లో హోలీ సంబరాలను జరుపుకున్నారు. పిల్లలు, యువకులు, మహిళలు రంగులు చల్లుకుని హోలీ వేడుకలను జరుపుకున్నారు.


బాన్సువాడలో కేరింతలు వేస్తున్న చిన్నారులు

ఎల్లారెడ్డిలో ఘనంగా హోలీ

ఎల్లారెడ్డి, మార్చి 25 : ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఆదివారం రాత్రి కాముని దహనం చేసి ఉదయం గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ కేంద్రంలో యువత చిన్న పిల్లలు రంగులతో ఘనంగా హోలీ పండుగ నిర్వహించుకున్నారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా రంగులతో హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. అదే విధంగా ఎల్లారెడ్డి డీఎస్పీ కార్యాలయంలో ఎల్లారెడ్డి పోలీసులు సీఐ రవీందర్‌నాయక్, ఎస్ఐ బుజ్జ మహేష్, పోలీసు సిబ్బంది కూడా హోలీలో పాల్గొన్నారు.


మండాపూర్‌లో హోలీ ఆడుతున్న యువకులు

జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో మహిళా ఓటర్లదే కీలకం

● అతివలు 8,33,851 మంది

మద్నూర్, మార్చి 25: జహీరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 1633075గా ఉందని ఎన్నికల అధికారులు ప్రకటించారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లున్నాయి. కామారెడ్డి జిల్లా పరిధిలో 4, రంగారెడ్డి జిల్లా పరిధిలో 3 సెగ్మెంట్లున్నాయి. జహీరాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో అధికంగా బాన్సువాడ అసెంబ్లీ సెగ్మెంట్‌లో తక్కువగా ఓటర్లున్నారు. అన్ని సెగ్మెంట్‌లలో మహిళా ఓటర్లు అధికంగా ఉండటం గమనార్హం. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో పురుష ఓటర్లు 797704 మంది ఉండగా, మహిళా ఓటర్లు 833851 మంది ఉన్నారు. కాగా 85 ఏళ్ల వయస్సు పై బడిన వారికి ఇంటి వద్దే ఓటు హక్కునువినియోగించుకునేందుకు అధికారులు ఏర్పాట్లు చేయగా, ఒక జుక్కల్ నియోజకవర్గంలోనే సీనియర్ సిటిజన్లు 11059 మంది, పీడబ్ల్యూడీ 5145 మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

మెడికల్ బిల్లులను మంజూరు చేయండి


మాట్లాడుతున్న రామ్మోహన్‌రావు

పెద్దబజార్, మార్చి 25: అనేక రోజులుగా ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న పెన్షనర్ల మెడికల్ బిల్లులను ఈనెల 30లోపు మంజూరు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని పెన్షనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అనుమతించని కారణంగా పెన్షనర్లు లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి వైద్యం చేయించుకుంటున్నారని అందులో కొంత భాగాన్ని మాత్రమే ప్రభుత్వం అనుమతించిందని అన్నారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు హన్మాండ్లు, కార్యదర్శి ప్రసాద్‌రావు, సుదర్శన్‌రావు, బోజారావు, నారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

అర్జంట్‌గా వెయిటర్స్ కావలెను

ఆర్మూర్‌లోని సిద్దులగుట్ట వద్ద గల Mr.360 Drive In నందు పనిచేయుటకు వెయిటర్స్ కావలెను. ఆకర్షనీయమైన వేతనం ఇవ్వబడును. అర్జంట్‌గా సంప్రదించగలరు సెల్ : 95423 16531 AJZ

CHANGE OF NAME

★ I, YETTAM NAGAJYOTHI W/O.ETTAM MAHESH R/O. H.NO. 3-23, SOANPET(V), MENDORA(M), NIZAMABAD (D). NOW I, CHANGED MY NAME AS ETTAM MANASA W/O. ETTAM MAHESH AJK-15118

Classifieds మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం ప్రతి రోజూ... క్లాసిఫైడ్స్



పాఠకులకు ముఖ్య గమనిక


క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

-: సంప్రదించవల్సిన నెంబరు :-

కామారెడ్డి : 9985411453

ఆయకట్టు పంటల కోసం
ఏడో విడత నీటి విడుదల


ప్రధానకాల్వ ద్వారా విడుదలవుతున్న నీరు

నిజాంసాగర్, మార్చి 25: నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి ఆయకట్టు పంటల కోసం ఏడో విడత నీటి విడుదలను సోమవారం నుంచి ప్రారంభించారు. యాసంగి పంటల కోసం నీటి విడుదలను ప్రారంభించినట్లు నీటి పారుదల శాఖ ఏఈ శివ ప్రసాద్ తెలిపారు. ఏడు విడతల్లో 11 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 6 విడతల్లో 9.16 టీఎంసీల నీటిని విడుదల చేయగా, 7వ విడతలో డిస్ట్రిబ్యూటరీ 1 నుంచి 39 వరకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1405.00 అడుగులకు గాను 1394.00 అడుగులు, 17.802 టీఎంసీలకు గాను 6.17 అడుగులు నిల్వ ఉన్నట్లు తెలిపారు. ప్రధా నకాల్వద్వారా 1500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

‘జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌కే మద్దతు’

భిక్కనూరు, మార్చి 25: జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కే తమ మద్దతు ఉంటుందని భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు అన్నారు. సోమవారం గ్రామంలో మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు ప్రత్యేక సమావేశం నిర్వహించి అనీల్‌కుమార్‌కు మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అనీల్‌కుమార్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో అన్నదానం

రాజంపేట, మార్చి 25: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా అభిషేకం,అర్చన సాయిబాబా పల్లికిసేన అన్నదాన కార్యక్రమం సాయిబాబా సేవసమతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపౌర్ణమికి సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు ఇట్టెం చిన్నసిద్దిరాములు, కృష్ణమూర్తి, సుభాష్‌రెడ్డి,శ్రీనివాస్,మహిళలు,చిన్నారులు పాల్గొన్నారు.

తాగు నీటి కుండలు సిద్ధం


మట్టి రంజన్లు

మద్నూర్, మార్చి 25: వేసవి కాలం వచ్చిందంటే చల్లటి నీళ్ల కోసం తాపత్రయం పడుతున్న పేదల కోసం కుమ్మరులు నీటి కుండలను సిద్ధం చేస్తున్నారు. మండల కేంద్రంలోని ఇందిరా నగర్ కాలనీలో తయారు చేస్తున్న కుండలను కరీంనగర్, జగిత్యాల తదితర ప్రాంతాలకు వెళ్లి విక్రయిస్తుంటారు. మద్నూర్‌లో తయారైన ఈ కుండలకు భలే గిరాకీ ఉంటుంది. ప్రతిరోజు 10 కుండలను తయారు చేస్తున్నట్లు కుమ్మరులు తెలిపారు. వేసవి కాలానికి నెల రోజుల ముందు నుంచి తాగునీటి కోసం మట్టితో తయారైన కుండలను కుమ్మరులు సిద్ధం చేస్తుంటారు. ఆధునీక యుగంలో సైతం మట్టి కుండలపై పలువురు ముచ్చట పడుతున్నారు. కాలానికి అనుగుణంగా మారుతున్న సమాజం మళ్లీ కుండల వైపు మొగ్గు చూపుతున్నారు. ఆధునీక పరిజ్ఞానంతో తయారైన ఫ్రిజ్‌లు ఉన్న వారందరు వేసవి కాలం వచ్చిందంటే మట్టి కుండలు కొనుగోలు చేస్తున్నారు. ఫ్రిజ్‌లలో నిల్వ ఉండే నీళ్లు తాగడం వల్ల అనారోగ్యం బారిన పడుతున్నందునే మట్టితో తయారైన మంచినీటి కుండల వైపు మొగ్గు చూపుతున్నారు. ఒకప్పుడు పేదలు వాడే మంచినీటి సురాయిలు ఇప్పుడు ప్రతి ఒక్కరూ కొనుగోలు చేస్తున్నారు. వేసవి కాలం వచ్చిందంటే ఎక్కడ చూసినా మట్టితో తయారైన రకరకాల కుండలు దర్శనమిస్తున్నాయి. మండల కేంద్రంలోని కొందరు కుమ్మరులు తమ వృత్తిని కాపాడుకోవడానికి వేసవి కాలానికి తగిన విధంగా కుండలు సిద్దం చేస్తూ, ఇతర జిల్లాలకు పంపిణీ చేస్తున్నారు. మండలంలో పలువురు కుమ్మరులు ఉన్నప్పటికి వారి చేతిలో పెట్టుబడి లేక ఆర్థికంగా వెనుకబడి పోతున్నారు. మిగతా కాలాల్లో కుమ్మరులు పనులు లేక దుర్భరంగా జీవితం గడుపుతుంటారు. ప్రభు త్వం వీరికి ఎల్లప్పుడు పని ఉండే విధంగా ఉపాధి కల్పించాలని కోరుతున్నారు.

ప్యాకేజీ అందించాలి : హన్మవ్వ (మద్నూర్)

ప్రభుత్వ ఇతర కులస్తులకు అదుకున్నట్లు కుమ్మరులకు సైతం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. ప్రత్యేక ప్యాకేజీ అందజేసి ఆర్థికంగా ఆదుకోవాలి. ప్రభుత్వ ఆర్థిక సహాయంతో మరింత ఉత్సాహంగా తమ వృత్తిని కాపాడుకుంటాము.

కష్టపడితే ఫలితం వస్తుంది : ఈరన్న

కుండలను తయారు చేయడానికి ఎంతో కష్టపడాల్సి వస్తుంది. మట్టిని చెరువుల్లోంచి గాడిదలపై తెచ్చుకుని కుండలను తయారు చేస్తున్నాము. ప్రభుత్వ ఆర్థిక సహాయం అందిస్తే ఆటో ట్రాలీలను తీసుకుని వాటి ద్వారా మట్టి తెచ్చుకుంటాము. గ్రామానికి దూరంగా విశాలమైన స్థలం ఇవ్వాలి. తయారు చేసిన కుండలను ఆరబెట్టుకుంటాము.

అందరి జీవితం ఆనందమయంగా మారాలి

● ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బాన్సువాడటౌన్/బాన్సువాడ, మార్చి24: ప్రతీఒక్కరి జీవితం ఆనందమయంగా మారాలని, బాన్సువాడ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం ఆయన బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలో, బాన్సువాడ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దుద్దాల అంజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, సొసైటీ చైర్మెన్లు ఎర్వల కృష్ణారెడ్డి, గంగారాం, మున్సిపల్ కౌన్సిలర్లు లింగం, కిరణ్, అమర్, నాయకులు గోపాల్‌రెడ్డి, నార్ల ఉదయ్, కనుకుట్ల రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ జేఎన్‌టీయూ ఎన్నికల్లో వామపక్ష కూటమి విజయంపై హర్షం


స్వీట్లు తినిపించుకుంటున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

నిజామాబాద్ అర్బన్, మార్చి 25: ఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో జరిగిన విద్యార్థి సంఘాల ఎన్నికల్లో వామపక్ష కూటమి విజయం సాధించడంపై సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్వీట్లు పంచుకొని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు రఘురాం మాట్లాడుతూ పోటీ చేసిన అన్ని స్థానాల్లో ఏబీవీపీ విద్యార్థి సంఘాన్ని వా మపక్ష విద్యార్థి సంఘాలు ఓడించి తమ సత్తా చాటాయని అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ ఎన్నికల్లో గెలవడం గొప్ప విషయమన్నారు. ఈ విజయం మతోన్మాద శక్తులకు స్థానం లేదని సంకేతం ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అంజలి, ఏఐవైఎస్ జిల్లా కార్యదర్శి రంజిత్, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి నవీన్, కుషాల్ పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొని ఒకరి మృతి


రాంబాబు మృతదేహం

మాచారెడ్డి, మార్చి25: మాచారెడ్డి గ్రామంలోని ప్రభుత్వ స్కూల్ వద్ద ఆదివారం రాత్రి రోడ్డుపై ఉన్న డివైడర్‌ను ఢీకొని ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలోని ప్రకాశం జిల్లాకు చెందిన తన్నిరు వెంకటరాం బాబు(23) అనే వ్యక్తి మృతిచెందినట్లు మాచారెడ్డి ఎస్ఐ తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని కోర్టులో సోలార్‌ప్లేట్ల పనిముగించుకుని తన ఇద్దరు స్నేహితులైన చరణ్‌కుమార్‌రెడ్డి, వెంకటేశ్వర్లుకలిసి బైక్‌పై కామారెడ్డి నుంచి కరీంనగర్‌కు వెళ్తున్న సమయంలో అతివేగంతో వచ్చి డివైడర్‌ను ఢీకొనడంతో రాంబాబు అక్కడికక్కడే మృతిచెందగా ఇద్దరు స్నేహితులకు గాయాలైనట్లు తెలిపారు. ప్రమాదంపై మృతుని తండ్రి తన్నిరు అంకయ్య ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ముగ్గురు పేకాటరాయుళ్ల అరెస్టు

దోమకొండ, మార్చి 25: మండలంలోని సంగమేశ్వర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నట్లు ఎస్సై గణేష్ సోమవారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 6410 స్వాధినం చేసుకున్నట్లు తెలిపారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి	
ప్రియా 35	ఓం భీం బుష్
దర్శన్	రజాకర్
శాంతి	ప్రేమలు
ప్రియా 70	భీమా

బాన్సువాడ	
వెంకటేశ్వర	రజాకర్
మహేశ్వరి	ఓం భీం బుష్

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	120	200	220
వెన్‌కాబ్(కిలో)	120	210	230